క్లుప్తంగా

భక్తిభావం పెంపొందించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి దంపతులు

షాద్‌నగర్: ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దూసకల్‌లో గణపతి, పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అన్నారు. సమాజాభివృద్ధికి, పేదల సంక్షేమానికి అందరు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడాపోటీలను విజయవంతం చేయండి

జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్: గ్రామాల్లో ఈ నెల15 నుంచి నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి కోరారు. బుధవారం క్రీడల నిర్వహణ కమిటీ సభ్యులు, పీఈటీలతో ఎంపీడీఓ వినయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆటలను నిర్వహిస్తుందన్నారు. ఆసక్తి గల వారు తమ పేర్లను మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. మండలస్థాయి పోటీలు 15 నుంచి 17 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఉచిత నీటి సరఫరా అభినందనీయం

కాంగ్రెస్ నాయకుడు దర్శన్



తాగునీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దర్శన్

మొయినాబాద్‌రూరల్: గ్రామ ప్రజలకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ సొంత డబ్బులతో ఉచిత నీటి శుద్ధి సరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి షాబాద్ దర్శన్, రాష్ట్ర ఇంటర్మీడియట్ ప్రైవేటు కళాశాలల అధ్యక్షుడు గౌరీ సతీష్‌లు నిరంజన్‌గౌడ్‌తో పాటు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శుద్ధి చేసిన నీటిని తాగడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రస్తుతం ప్రజలందరు ఫిల్టర్ వాటర్‌కే అలవాటుపడ్డారని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి, స్వప్న, మాణయ్య నాయకులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసులు

మొయినాబాద్ ఎస్సై శిరీషా

మొయినాబాద్‌రూరల్: తల్లిదండ్రుల సహకారంతోనే పిల్లలు బైక్‌లు నడుపుతున్నారని మొయినాబాద్ ఎస్సై శిరీషా అన్నారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపిస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బుధవారం అమ్డాపూర్‌లో వివిధ ప్రమాదాల సంఘటనలపై అవగాహన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. వాహనాలు నడిపే వారంతా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపవద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు శ్రావణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలతో లబ్ధి

డీసీసీబీ డైరెక్టర్ మంజులారెడ్డి

నందిగామ: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, మేకగూడ పీఏసీఎస్ చైర్మన్ కంకంటి మంజులారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చేగూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంజులరెడ్డి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గ్రేడ్-ఏ ధాన్యానికి రూ.2080, గ్రేడ్- బీ రకానికి రూ.2040, అదే విధంగా మొక్కజొన్నకు రూ.1962 మద్దతు ధర ప్రకటించిందని, ఈ ధరకు పీఏసీఎస్‌ల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

‘పది’ ఫలితాల్లో విద్యార్థుల సత్తా



అనిల్‌కుమార్ (9.8) ఐశర్య (9.2) టి. వైష్ణవి (9.7) ఎం.వైష్ణవి (9.5) బి నందిని (9.3) వినయ్‌కుమార్ (9.8) అరుణ్ తేజ (9.8)



నందిని (9.5) నిహారిక (9.5) అనూష (9.3) సహస్ర (9.2) స్పందన(9.7) అక్షిత (9.8) నిఖిత (9.8)



సానియా (9.7) చరిత (8.8) సులేకా (8.8) అదిబాబేగం(8.8) సంజన (9.8) దీపిక (9.8) సింధు (9.7)

కేశంపేట: పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులు సాహిత్యవర్ధన్ 10/10జీపీఏ, అనిల్‌కుమార్ 10/9.8 జీపీఏ సాధించారు. అలాగే మండలంలోని పాపిరెడ్డిగూలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఐశర్య 9.2 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే, ఎక్లాస్‌ఖాన్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 93శాతం, కాకునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 64శాతం, కేశంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 72శాతం, పాపిరెడ్డిగూడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 72శాతం, వేములనర్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 50 శాతం, కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 87శాతం, నిర్దవెల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 69శాతం, కొండారెడ్డిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 70 శాతం, కేజీబీవీ పాటిగడ్డలో 68 శాతం, ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ (బాలురు)లో 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈఓ మనోహర్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు శ్రీనివాససాగర్, కార్యదర్శి కరుణాకర్‌గౌడ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రసూల్, వెంకటయ్యగౌడ్ అభినందించారు.

షాబాద్‌లో 77.27 శాతం ఉత్తీర్ణత

షాబాద్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో షాబాద్ మండలంలో 77.27 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ తెలిపారు. బుధవారం మండలంలోని 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒక మోడల్ పాఠశాల, ఒక కేజీబీవీ పాఠశాలల్లో మొత్తం 484 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా, ఇందులో 374 మంది విద్యార్థులు పాసయ్యారు. 77.27 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో 35 మంది విద్యార్థులు పరీక్షరాయగా అందరూ పాసై, వందశాతం ఉత్తీర్ణత సాధించారు. హైతాబాద్ పాఠశాలకు చెందిన టి. వైష్ణవి 9.7జీపీఏ సాధించి మండల టపర్‌గా నిలవగా, మోడల్ పాఠశాలకు చెందిన ఎం.వైష్ణవి 9.5జీపీఏ సాధించి రెండో స్థానం, కేజీబీవీ పాఠశాలకు చెందిన నందిని 9.3జీపీఏ సాధించి మూడో స్థానంలో నిలిచింది. అలాగే, మండంలోని ఐదు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 131 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష రాయగా, 126 మంది పాసయ్యారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

కొందుర్గులో 96శాతం ఉత్తీర్ణత

కొందుర్గు: పదవ తరగతి ఫలితాల్లో కొందుర్గు ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలకు రాయగా 74 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో వినయ్‌కుమార్, అరుణ్ తేజ 9.8 గ్రేడ్ సాధించి మండలంలోనే టాపర్లుగా నిలిచారు. అదే విధంగా కొందుర్గు కేజీబీవీ విద్యార్థిని సహస్ర 9.2 గ్రేడ్‌తో ద్వితీయ స్థానంలో సాధించింది. ప్రైవేట్ పాఠశాలలో ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థి అభినయాశ్రీ, గీతాంజలి విద్యార్థి విష్ణుష్ 9.3 గ్రేడ్ సాధించారు.

జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో..

చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 84 మందికి విద్యార్థులకు గాను 79 మంది ఉత్తీర్ణులై 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు సంబంధించి నందిని, నిహారికలు 9.5 గ్రేడ్‌తో మండలంలో ప్రథమ స్థానం సాధించారు. కేజీబీవి విద్యార్థి అనూష 9.3 గ్రేడ్‌తో ద్వితీయ స్థానం సాధించింది.

నందిగామలో 43.5 శాతం ఉత్తీర్ణత

నందిగామ: మండల కేంద్రమైన నందిగామతో పాటు మరో నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 43.5 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 216 మందికి గాను 94 మంది ఉత్తీర్ణులయ్యారు. నందిగామలో 94 మంది విద్యార్థులకు గాను 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, మధుసూదన్‌రెడ్డి అనే విద్యార్థి అత్యధికంగా 9.3 జీపీఏ సాధించారు. చేగూరు ఉన్నత పాఠశాలలో 64 మందికి గాను 35 మంది, మామిడిపల్లి ఉన్నత పాఠశాలలో 27 మందికి గాను 12 మంది, మేకగూడ ఉన్నత పాఠశాలలో 22 మందికి గాను 11 మంది ఉత్తీర్ణులయ్యారు.

పేదింటి బిడ్డ...చదువులో మాణిక్యం..

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ పరిధిలోని చౌలపల్లికి చెందిన స్పందన పది ఫలితాల్లో సత్తాచాటి మండల టాపర్‌గా నిలిచింది. కావలి శంకర్, వసంత దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి రెండవ కూతురు స్పందన మండల పరిధిలోని చించోడ్ జెడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతోంది. నిరుపేద కుటుంబానికి చెందిన స్పందన పది ఫలితాల్లో 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. విద్యకు పేదరికం అడ్డుకాదని నిరూపించింది. టాపర్‌గా నిలిచిన స్పందనను ఎంఈఓ శంకర్‌రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలదే పైచేయి.

మొయినాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల ఉత్తీర్ణత శాతంతో పాటు మార్కుల్లో ముందంజలో నిలిచారు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో మొయినాబాద్ మండలంలో 72.79 శాతం ఉత్తీర్ణతను సాధించింది. ఇందులో ఎన్కెపల్లి మొదటి స్థానంలో 91 శాతం ఉండగా, రెండవ స్థానంలో అమ్డాపూర్ 86 శాతంతో నిలిచింది.

శంకర్‌పల్లి మండలంలో 74శాతం ఉత్తీర్ణత

శంకర్‌పల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 74శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తం 579మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 432మంది విద్యార్థులు పాసయ్యారు. జిల్లా పరిషత్ పాఠశాల పర్వేద 62శాతం, ప్రొద్దుటూరు 70 శాతం , శంకర్‌పల్లి బాలుర 59.52శాతం, శంకర్‌పల్లి బాలికల 68శాతం , మహాలింగపురం 68శాతం , కొండకల్ 64.4శాతం, జనవాడ 63శాతం, మహారాజ్‌పేట్ 62శాతం, రావులపల్లి కలాన్ 67శాతం, కొత్తపల్లి 62శాతం, టంగటూరు 71శాతం , శంకర్‌పల్లి బాలికల వసతి గృహం 96శాతం , శంకర్‌పల్లి ఆదర్శ పాఠశాల 90 శాతం, కస్తుర్బాగాంధీ పాఠశాల 88శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ప్రైవేట్‌కు దీటుగా ఫలితాలు

షాద్‌నగర్‌రూరల్: పదవ తరగతి ఫలితాలను ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం తెలగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన అక్షిత, చైతన్య, మానస 10 జీపీఏ, అక్షిత, నిఖిత 9.8 జీపీఏను సాధించారు. మహాత్మాజ్యోతిరావుపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల(మొగిలిగిద్ద)కు చెందిన మాధవి 9.8జీపీఏ, మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన సానియా 9.7 జీపీఏ సాధించింది. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

కొత్తూరు మండలంలో ఉత్తీర్ణత శాతం 77.9

కొత్తూరు: పదోతరగతి పరీక్షా ఫలితాల్లో కొత్తూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు వెనకబడ్డాయి. మండలంలో 5 జెడ్పీహెచ్ఎస్, 1 కేజీబీవీ పాఠశాల ఉండగా 258 మంది విద్యార్థులు పరీక్షలు

నర్సప్పగూడ ఉన్నత పాఠశాల నిల్..

నర్సప్పగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 మందికి 9 మంది ఫెయిల్ అయ్యారు. ఈ పాఠశాలలో కొంత మంది ఉపాధ్యాయుల పనితీరు సక్రమంగా లేకపోవడం, ప్రత్యేక తరగతులు నిర్వహించలేకపోవడంతోనే జీరో పర్సంట్ వచ్చిందని గ్రామస్తులు మండి పడుతున్నారు.

రాశారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో 201 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 57 మంది ఫెయిల్ అయినట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉత్తీర్ణత 87.1 ఉండగా అత్యల్పంగా సిద్ధాపూర్‌లో 60 శాతం ఉంది.

సత్తాచాటిన గురుకులం విద్యార్థులు

మొయినాబాద్: ‘పది’ ఫలితాల్లో గురుకులం వి ద్యార్థులు సత్తాచాటారు. మండలంలోని చిలుకూరులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి ఎస్.శశికిరణ్, ఎత్‌బార్‌పల్లిలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థి ఎస్.భవ్యశ్రీ 10కి 10 జీపీఏ సాధించారు. చిలుకూరు గురుకులంలో మొత్తం 75 మంది విద్యార్థులకుగాను 73 మంది విద్యార్థులు, మైనార్టీ గురుకులంలో 72 మందికి 70 మంది ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాలలు 97 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొయినాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 65 శాతం ఉత్తీర్ణతలయ్యారు. మొత్తం 441 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 287 మంది పాసైయ్యారు.

చేవెళ్లలో 80శాతం ఉత్తీర్ణత

చేవెళ్ల: మండలంలోని విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బుధవారం విడుదలైన పది ఫలితాల్లో మండలంలోని 18 ఉన్నత పాఠశాల్లో 497 విద్యార్థులు పరీక్షలు రాయగా 398 మంది విద్యార్థులు పాసై 80శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఆదర్శ పాఠశాల చేవెళ్లలో ఇద్దరు విద్యార్థులు ఎస్. రిషిత, కె.శ్రీనిధిలు 10కి 10జీపీఏ సాధించి టాపర్లుగా నిలిచారు. జిల్లాలోని అన్ని ఆదర్శ పాఠశాల్లో వీరే టాపర్లుగా నిలిచారని పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి తెలిపారు.విద్యార్థులను పాఠశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

మొయినాబాద్‌రూరల్: సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ రమాదేవి అభినందనలు తెలిపారు. బుధవారం విడుదలైన పది ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల చేవెళ్ల పాఠశాల విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. అందులో 75 మందికి విద్యార్థులకు 73 మంది పాసయ్యారు. ఈ విద్యార్థుల్లో సంజన 9.8, దీపిక 9.8, సింధు 9.7, ధనలక్ష్మి 9.5 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను సాంఘిక సంక్షేమ గురుకులాల ఆర్‌సీఓ శారదవెంకటేశ్ ప్రిన్సిపాల్ రమాదేవిలు అభినందించారు.

ప్రజాసేవకే జీవితం అంకితం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల

షాద్‌నగర్: తన జీవితం ప్రజాసేవకే అంకితమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం చౌరస్తా నుంచి రెడ్‌రోజ్ గార్డెన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేను గజమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన నేతలు సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. నాయకులు కార్యకర్తలు, ప్రజలతో ఎల్లప్పుడు మమేకం కావాలని, వారు సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. సన్మానాలు, సత్కారాలు కాదు సమాజ సేవ చేయాలన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

షాద్‌నగర్: ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదినోత్సవాన్ని సందర్భంగా బుధవారం పట్టణంలోని రెడ్‌రోజ్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ నేతలు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 140 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రక్తదానం చేసిన నేతలు, కార్యకర్తలకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌యాదవ్, మురళీయాదవ్, నరేందర్, ఎంఎస్ నటరాజన్, విశ్వం, నారాయణయాదవ్, నారాయణరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

శుభాకాంక్షల వెల్లువ

కేశంపేట: అంజయ్యయాదవ్ జన్మదినం సందర్భంగా స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల బుధవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, కొత్తూర్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యేకు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, జెడ్పీటీసీ శ్రీలత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే కాలె యాదయ్య



కల్వర్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

చేవెళ్ల: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ సహకరిస్తోందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని ఎన్కేపల్లిలో ఉన్న వాగుపై రూ.30లక్షలతో, ఈర్లపల్లి గ్రామాల్లో ఉన్న వాగుపై రూ.35లక్షల హెచ్‌ఎండీఏ నిధులతో కల్వర్టుల నిర్మాణాలకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈర్లపల్లి సర్పంచ్ రాజశేఖర్, ఎన్కేపల్లి సర్పంచ్ రాధా, ఎంపీటీసీ మాధవిల ఆధ్వర్యంలో ఈ నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న రైతులకు ఈ వాగుపై కల్వర్టు సమస్య ఎన్నో ఏళ్లుగా ఉందని చెప్పారు. దీనిని పరిష్కరించాలని పలుమార్లు కోరడంతో ప్రత్యేకంగా ఈ గ్రామాల రైతుల కోసం హెచ్‌ఎండీఏ నిధుల నుంచి రూ.65లక్షల తీసుకువచ్చి ఈ రెండు గ్రామాల్లో కల్వర్టుల నిర్మాణాలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే ప్రత్యేక నిధులను సైతం తీసుకు వచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం. విజయలక్ష్మీ, జెడ్పీటీసీ ఎం. మాలతి, వైస్ ఎంపీపీ కె. శివప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ బి. నర్సింలు, నాయకులు ఎం. క్రిష్టారెడ్డి, వనం లక్ష్మీకాంత్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, సాయినాథ్, మహిపాల్‌రెడ్డి, పట్లోళ్ల మన్మంత్ రెడ్డి, వనం మహేందర్‌రెడ్డి, భాస్కర్, విక్రమ్, పామెన వెంకటేశ్, రాజు, గని, డీఈఈ జగన్ రెడ్డి, ఈఏ హనీసా, గ్రామస్తులు, మండలపార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోండి

పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



అంబలిని పంపిణీ చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

కేశంపేట: నిరుపేదలు దాతలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో నమో అమృతపానం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అంబలిని ఉచితంగా ప్రతి రోజు పంపిణీ చేస్తున్నారు. బుధవారం మండలంలో కొత్తపేట, సంతాపూర్, కొనాయపల్లి, అల్వాల్, మంగళిగూడ, ఎక్లాస్‌ఖాన్‌పేట, బైర్కాన్‌పల్లి గ్రామాల్లో అంబలి కేంద్రాలను విష్ణువర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ట్రస్టు ఆధ్వర్యంలో నిరంతరం నిరుపేదలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా పేదలను ఆదుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో సంతాపూర్ సర్పంచ్ అంజయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, నరేందర్‌రెడ్డి, అంజయ్య, పాండు, కుమార్‌గుప్తా, కుమార్, నరసింహ, యాదయ్య, శ్రీను, జంగయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం

డీఎస్‌పీనాయకుడు నర్సింహా



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కొత్తూరు: దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెడుతూ..దేశ పౌరులందరికి సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగం పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని డీఎస్‌పీ(ధర్మ సమాజ్‌పార్టీ) జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహా కోరారు. రాజ్యాంగ గ్రంథాలను ప్రతి భారతీయుడికి పంపిణీ చేయాలని కోరుతూ.. బుధవారం ఆయన పలువురు నాయకులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగంతోనే దేశంలో కులాలు, మతాలకు అనుగుణంగా ఉద్యోగాలు, రాజకీయాలు, చదువుల్లో రిజర్వేషన్లు వర్తిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వమే చొరవ తీసుకుని రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, మహిపాల్, చంద్రశేఖర్, నాగార్జున, రామ్, ఫకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి

పీసీసీ కార్యదర్శి శంకర్



సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న శంకర్

షాద్‌నగర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేస్తూ జీఓను జారీ చేయాలని పీసీసీ కార్యదర్శి వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని వారు చేపట్టిన దీక్షకు కాంగ్రెస్ నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విధుల్లోకి తీసుకునేటప్పుడు ప్రభుత్వం వారితో మూడేళ్ల ప్రొబేషనరీ ప్రీరియడ్ విధులు నిర్వహించాలని ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ప్రొబేషనరీ కాలం ముగిసినా ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మెబాట పట్టారని తెలిపారు. గత 13 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న జేపీఎస్‌లకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ్మ, రఘు, హరినాథ్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, రజిత, సుదర్శన్, పురుషోత్తంరెడ్డి, శేఖర్, నెహ్రూనాయక్, సత్యంరెడ్డి, సీతారాం కృష్ణారెడ్డి, రాజు, రాజునాయక్, రాందాస్ నాయక్, నర్సింలు పాల్గొన్నారు.